యం.ఐ.కిషన్

# కల నిజమాయెగా.....

హన్నారావుకి వున్నట్టుండి ఒకానొక శుభముహూర్తాన్న "ఆంధ్రభూమి"లో తన పేరుని అచ్చులో చూసుకోవాలన్న కోరిక కలిగింది!

కలిగిన కోరిక కలిగినట్టే వుండిపోతే ఏ బాధా లేకపోను. కానీ వుండి పోలేదు. తెలుగునాడు ప్రభుత్వానికి పట్టిన పాదుపు జాడ్యంలా నానాటికీ ప్రబలిపోతూ అతని నరనరాల నిండా వ్యాపించి పోయింది!

దాన్తో హన్నారావు స్థిమితం కోల్పోయాడు!

కూర్చున్న చోట కూర్చో లేక పోవడం, పడుకున్నచోట పడుకో లేకపోవడం, తిండి సహించక పోవడం, మాటిమాటికీ జుట్టు పీక్కోవాలనిపించడం ఇలాంటివే ఇంకా ఎన్నో ఎన్నో వికారాలు కలగసాగినయ్ అతగాడిలో.

ఆంధ్రభూమిలో ఎలాగైనా సరే తన పేరు పడాలి! పడితే అది చూసి తను మురిసి ముక్కలై పోవాలి! కానీ ఎలా?

ఎలా ఎలా ఎలా అనుకుంటూ ఒక ఆదివారం పూట హన్నారావు జుట్టు పీక్కుంటూండగా— సరిగ్గా అదే సమయానికి అతన్ని పేకాట కాహ్వానించేందుకు అతగాడి రూమ్‌కొచ్చిన అతని మిత్రుడు కన్నారావు ఆ దృశ్యం చూసి గుండె పగిలి భోరున విలపిస్తూ "హన్నా! నా ప్రియనేస్తమా! ఏమి నీ కొచ్చిన కష్టంబు? జుట్టు పీక్కోవడం పెళ్ళైన మగవాళ్ళ లక్షణం! బ్రహ్మచారి ముండాకొడుకువి నీవు జుట్టు పీక్కుంటున్నావంటే. నీవు కూడా ప్రేమలో పడ్డావని నిర్ద్వంద్వంగా శంకించాల్సి వస్తోంది! జీవితం సినిమా కాదు హన్నా! నిజ జీవితం నిజంగా జీవితం! టీవీ కొన్నవాడు అనతికాలంలోనే తన అవివేకానికి భోరున విలపించుటెట్లు తథ్యమో నిజ జీవితంలో నిజంగా ప్రేమలో పడ్డవాడు కూడా అనతి కాలములోనే భగ్న ప్రేమికుడై బావురుమనుట అట్లే తథ్యము! తదుపరి బ్రతుకు బండపై మనశ్శాంతిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో నావలె పేకాట నాశ్రయించడవూ అంతే తథ్యము! ...హన్నా! నా ప్రియ మిత్రమా! నీ ఈ దుస్థితికి నా గుండె చెరువైకాదు తెలుగ్గంగై పోతున్నది!" అని సుదీర్ఘంగా వాపోయి ముక్కు చీదడం మొదలు పెట్టాడు! అతగాడు నిజంగానే తన నిజ జీవితంలో ఓ నిజమైన సుందరిని ప్రేమించి నిజంగానే భంగపడిన నిజమైన భగ్న ప్రేమికుడు!

తన మీద చిందిన నీటి తుపర్లూ కన్నారావు కన్నీరో, లేక అతగాడి ముక్కు నుండి బయల్వెడిన మరోరకం ద్రవబిందువులో అర్థం కాలేదు హన్నారావుకి. కన్నీళ్ళైతే ఫర్వాలేదు, కానీ—

రాఒళ్ళు జలదరించినట్టయి ఆ వెనుక మండు కొచ్చింది హన్నారావుకి. మండి పడిపోదామనే అనుకున్నాడు. కనీ తన కొరకు కన్నీరు కారుస్తున్న తన నిజ మిత్రుడిపై కూకలెయ్యడం బావుండదన్జెప్పి నిగ్రహించుకున్నాడు. "రోదించబాకు మిత్రమా! నీ వపార్థం చేసు కుంటున్నావు! నీ ఊహ నిజం కాదు! నేనెవర్తెనీ ప్రేమించ లేదు..." అంటూ అసలు విషయం కాస్తా కన్నారావు చెవిన వేశాడు!

మిత్రుడు చెప్పింది విని ఆముదం తాగినవాడిలా ముఖం పెట్టాడు కన్నారావు.

"ముఖం అలా పెట్టావేం? నాది గొంతెమ్మ కోరికంటావా?" అడిగాడు హన్నారావు.

"కాదు! నీది గొంతెమ్మ కోరికా కాదు, అది నెరవేరక పోవడవన్నదీ లేదు! కానీ... అడవిరాముడు సినిమాని అరవైనాలుగు సార్లు చూసిన నీవు అందులోని కృషివుంటే మనుషులు రుషులౌతారు అనే పాటను వేలాది సార్లు ఆలకించిన నీవు కృషి చేయడం మాని వూరికే జుట్టు పీకేసుకుంటున్నందుకు నీ అజ్ఞానానికి విచారిస్తూ నా సుందర ముఖారవిందాన్ని ఆముదం తాగినట్టుగా పెట్టానే తప్ప, అంతకన్నా మరే కారణము లేదు" అంటూ అదేదో సినిమాలో త్రాగుబోతు హీరో ఆఖరి సీన్లో దగ్గినట్టు దగ్గేడు కన్నారావు.

"నేను కూడా ఒకప్పుడు నీలాగే దగ్గేవాణ్ణి! అప్పుడు నాకు దగ్స్ ఫార్ములా ఫార్టీఫైవ్ గురించి తెలిసింది! దాన్తో నేను దగ్గటం మానేశాను! ఇదిగో నీవు కూడా ఒకటి తీసుకో!"

జేబులోంచి దగ్స్‌ఫార్ములా ఫార్టీఫైవ్‌ని బైటకి తీసి కన్నారావు నోట్లోకి గురి చూసి విసిరాడు హన్నారావు.

"దగ్గటం మానేసినవాడివి ఇంకా నీ దగ్గర ఆటాబ్లెట్స్ ఎందుకున్నాయ్?" అనడుగుదామనుకున్న కన్నారావు కొండనాలుక్కీ ఓకాల్ కార్డ్‌కీ మధ్య దగ్స్ ఫార్ములా ఫార్టీఫైవ్ అడ్డుపడినందువల్ల అడగలేక పోయాడు!

"ఎలా వుంది?" అడిగాడు హన్నారావు ఓ రెండునిముషాల తర్వాత.

"తియ్యగా వుంది" చెప్పాడు కన్నారావు.

"నేనడిగింది టాబ్లెట్ గురించి కాదు. నీ దగ్గు...నీ దగ్గెలా వుందీ అనడుగుతున్నాను."

దిక్కుమాలిన దగ్గు సంగతి తర్వాత అలోచిద్దాంలే గాని ముందునీ సంగచ్చెప్పు నీ కోరిక నెరవేర్చుకోవడానికి ఇంతవరకూ నీవు ఏయే ప్రయాత్నాలు చేశావు?" అడిగాడు కన్నారావు కిస్సూ కిస్సూ మని దగ్గుతూ.

"మందు కొట్టి చాలా రోజు లయ్యుంటుంది! అందుకే నీకీ పాడు దగ్గు సంప్రాప్తించింది" అంటూ హన్నారావింకా ఏదో వాఖ్యానించబోతుంటే అతగాడి వీపు మీద ఛెళ్ళున ఓ చరుపు చరిచి "సొల్లు కబుర్లు చాలించి అసల్సంగచెప్పు" అని గసిరేడు కన్నారావు.

"కోరికైతే పుట్టి కొత్తపేట చాంతాండంతై పోయింది గాని, ప్రయత్నాలింకా ప్రారంభించలేదు!"

"కొత్తపేట చాంతాడా? కొత్తపేట

**హన్నారావు కల ఫలించలేదు. దాన్తో ఇంక తన కోరిక నెరవేరదని పూర్తిగా నిరాశపడిపోయి — సిరాబుడ్డిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలన్న స్థిర నిశ్చయానికొచ్చాడు. ఇది తెలిసి కన్నారావు లబోదిబోమన్నాడు......!**

వాంతాళ్ళకు ప్రసిద్ధని నే నెక్కడా వినలేదే?!'' అంటూ విస్తుపోయాడు కన్నరావు.

''కొత్తపేట కాకపోతే అదేదో వూరి చాంతాడు! అదిసరేగాని, ఇంతకీ నన్నేం చెయ్‌మంటావ్?''

''గంగలో దూకు! లేకపోతే ఏంటీ? కృషి వుంటే మనుషులు రుషులౌతారని చెప్పేనా? అహ.. నేను కాదు లే! ఓ సినిమా కవి చెప్పాడని చెప్పానా? ఇంకా అలోచించడం దేనికి? వెంటనే కృషి ప్రారంభించు!''

''ఈ రోజు మంచిరోజేనా?''

''ఈరోజు బహుళ పంచమి!... సరిగ్గా నాలుగేళ్ళ క్రితం సరిగ్గా ఇదే నెలలో సరిగ్గా ఇదే బహుళ పంచమి నాడు నా ప్రేయసి నా ప్రేమను తిరస్కరించి నాకు జ్ఞానోదయాన్ని కలగ జేసింది! అంటే పేకాటను మించిన పెన్నిధి లేదని తెలియ జెప్పింది! ఇంతకన్నా మంచి రోజు ఇంకేవుంటుంది? ఈరోజు ప్రారంభించు నీ ప్రయత్నం!'' అన్నాడు కన్నారావు గతాన్ని



స్మరించినా కూడా గోడుగోడున విలపించకుండా.

''సరే...ఐతే ఈరోజే పాఠకుల పేజీకో లెటర్ రాసి పారేస్తాను'' అన్నాడు హన్నారావు ఆనందంగా.

''పారెయ్యడం కాదు — పోస్ట్‌బాక్సులో వెయ్యి!''

''పారెయ్యడ వంటే దానర్థం అదే లేవోయ్!'' అన్న హన్నారావు ఆ వెంటనే కలంపట్టి పాఠకులపేజీకి ఓలేఖ రాసి పాడేశాడు (పోస్టు బాక్సులో).

చూశాడు చూశాడు చూశాడు. నాలుగు నెలలపాటు ఎదురు చూశాడు. కానీ అతగాడి ఉత్తరరాజంబు పాఠకులపేజీలో పడలేదు!

దీన్ని గురించి హన్నారావు ఆగేసటిగా ఇదైపోతుంటే అతగాడి ఇది చూళ్ళేక మనసంతా అదోలా ఐపోయిన అన్నారావు — మిత్రుణ్ణి కావలించుకొని ఓచిన్నసైజు ఏడుపేడ్చి— ''హన్నా! పాఠకుల పేజీకి వేల సంఖ్యలో ఉత్తరాలొస్తాయి! అడ్డమైన వెధవా రాజకీయవేత్తై పోవచ్చునేమో గాని, పాఠకులపేజీలో ఉత్తరం పడ్డం సామాన్యం కాదు! కాబట్టి తద్వారా నీ కోరిక నెరవేరుతుందనుకోవడం— భాగ్యలక్ష్మిలో ఫస్టు ప్రైజు రావడమంత కష్టం! కనుక నీ దృష్టిని

పాఠకుల పేజీ నుండి ఇతర శీర్షికల మీదకు మళ్ళించు! కథలు, నవలలు, వంటలు, కార్టూన్లు, జోకులు, పోటీక్విజ్ — ఇలా ప్రతీ అంశాన్నీ టచ్ చేస్తూవుండు! టచ్ చేయడమంటే నాదృష్టిలో ముట్టుకుని వదిలేయమని కాదు—దృష్టించటానికి ప్రయత్నించు! నీ పియఫ్‌లోన్‌కి అప్లయ్ చేసి ఓ పది రీముల తెల్ల కాగితాలూ, ఓ ఇరవై సిరాబుడ్లూ, ఓ వెయ్యి రూపాయల పోస్టేజీ స్టాంపులూ కొనేసెయ్. నీ సృష్టినంతా (అంటే నీవు రాయబోయే కథలూ కాకరకాయలూ, మన్నూ మశాన్ ఎట్సెట్రా అన్నమాట!) — ఆంధ్రభూమికి పంపేస్తూండు! అప్పుడు కృషి వున్న మనిషి రుషిఅవ్వడం ఎంత గారంటీయో నీ పేరు ఆంధ్రభూమిలో అచ్చవ్వడం కూడా అంతే గ్యారంటీ!'' అంటూ సుదీర్ఘంగా బుజ్జగించి అభయమిచ్చాడు.

''అన్నట్టు రుషి అంటే గుర్తొచ్చింది. రుషికీ రాజర్షికీ తేడా ఏంటి?'' అన్నాడు హన్నారావు.

''ముఖ్యమంత్రుల్ని అడగాల్సిన ప్రశ్న — నాలాంటి సామాన్యుడ్ని అడగటం భావ్యం కాదు. ఐనా — సన్యాసి, రుషి, రాజర్షి ఈ మూడింట్లో ఏ ఒక్కటీ కావాలనుకోవడం లేదుగా నువ్వు? నీ కోరికల్లా ఆంధ్రభూమిలో నీ పేరు అచ్చవడం! దాన్ని గురించే ఆలోచించు! డోంట్ లెట్ యువర్ మైండ్ డీవియేటెడ్'' అని వెన్ను తట్టి వెళ్ళిపోయాడు హన్నారావు.

మిత్రుడి సలహా మేరకు ఆ మర్నాడే ఓ పీయఫ్ లోన్‌కి అప్లయ్ చేశాడు హన్నారావు. సాంక్షనైంది! ఆ వెంటనే మిత్రుడు చెప్పిన ప్రకారం ఆయా సరంజామా అంతా కొనేసి, కార్యసాధనకు నడుం కట్టాడు!

దస్తాల కొద్దీ తెల్లకాగితాలు—కథలూ, నవలలూ, జోకులూ, వంటలూ, వనితావని వ్యాసాలుగా మారి వెళ్ళిపోసాగినయ్ సికింద్రబాదుకి.

కార్టూన్లు కూడా గీద్దామనుకున్నాడు గాని — మనిషి బొమ్మ గీస్తేతాబేల్లాగా, తాబేలు బొమ్మగీస్తే తాటకి లాగా కుదురుతున్నందువల్ల ఎడిటర్‌కి మతి చెడి మొదటికే మోసం వస్తుందేమోనన్న భయంతో మానుకున్నాడు హన్నారావు.

వందల సంఖ్యలో సికింద్రాబాదుకి బాణాల్లా దూసుకుపోసాగిన హన్నారావు రచనలు — వాటిలో పస లేకపోవడం వల్ల రాకెట్ వేగంతో తిరిగొచ్చేయ సాగినయి! దాన్తో.

కుమిలిపోసాగాడు హన్నారావు. కృంగిపోసాగాడు!

ఐనా...హన్నారావు ప్రోత్సాహ ప్రోద్బలాల వల్ల ఎప్పటి కప్పుడు తిరిగి ఉత్సాహాన్ని పుంజుకుంటూ —రాయడం పంపడం, రాయడం పంపడం, రాయడం పంపడం — అదో మహాయజ్ఞంలా నిర్వర్తించసాగాడు!

కొన్న కాగితాలైపోగా కొత్త కాగితాలు కొనాలిసొచ్చింది!

వందకు పైగానే పెన్నులు అరిగిపోయినయ్!



## అప్పన్న

నడిరోడ్డు మీద నారయ్య, మారయ్య కత్తులు దూసుకుని దెబ్బలాడు కుంటున్నారు. జనం చుట్టూ మూగారు కానీ వాళ్ళని ఆపే సాహసం చేయలేక పోతున్నారు.

ఇంతలో అప్పన్న ధైర్యంగా ముందుకెళ్ళి వాళ్ళిద్దరి గొడవాసర్దేసి వెనక్కి పంపించేశాడు.

''ఎలా ఆపగలిగావ్ వాళ్ళని!'' అడిగారు జనం ఆశ్చర్యంగా అప్పన్నని.


''ఏముంది. ఇద్దరి దగ్గరా నేను డబ్బు అప్పు తీసుకున్నా...''

అన్నాడు అప్పన్న.

—డి. సీతాదేవి (తెనాలి)

వింత

Mallik




వెయ్యిరూపాయల పోస్టేజీ స్టాంపులూ ఖర్చయిపోయినయ్!

ఐనా హన్నారావు కల ఫలించలేదు!

దాన్తో ఇంక తన కోరిక నెరవేరదని పూర్తిగా నిరాశపడిపోయి— సిరా బుడ్డిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలన్న స్థిరనిశ్చయానికొచ్చేశాడు హన్నారావు!

ఇది తెలిసి కన్నారావు లబోదిబోమన్నాడు. ''మిత్రమానీవు లేనిదే నే బ్రతకలే''నన్నాడు.

''నన్నన్యాయం చేయబా''కంటూ గట్టిగా ముక్కు చీదాడు!

ఆ చీదడంలో అతగాడి ముక్కూడి చేతిలోకి వచ్చింది!

దాన్ని తిరిగి అతికించుకుంటూ హన్నారావుకేసి చూసి ఆశ్చర్యపోయాడు! ''ఔరా!

**ఏమి విడ్డూరంబు?! నేనింతవరకూ గమనించనేలేదు సుమా!"అనకుని— ఆశ్చర్యంలోంచి తెరుకోవడానికి నెత్తిమీద గట్టిగా చరుచుకున్నాడు!**

**ఆ చరుచుకోవడంలో బుర్రలో ఓ మెరుపు** మెరిసినట్టయి— ఆ మెరుపు కాస్తా అమోఘమైన ఓ ఐడియాగా మారింది! దాన్తో "హన్నా! నేనున్నా! చింతవలదు! నీకోరిక నేరవేరే సమయమాసన్నమైంది!— నిశ్చింతగా వుండు" అంటూ మిత్రుణ్ణి భుజాల మీదికెక్కించుకొని గిరగిరా తిప్పేశాడు!

ఆ తిప్పటంలో కళ్లుతిరిగిన హన్నారావు భళ్ళున డోక్కుంటూ— "కన్నా! ఏంటిది?— నన్నేం చేయాలని నీ ఉద్దేశం?!"అంటూ కీచుమని అరిచాడు.

ఠక్కున అతని నోరు నొక్కి, "చేయుటకు నేనెవణ్ణి? చేయించుకోవడానికి నీవెవడివి? అన్నిటికీ ఆ భగవంతుడే వున్నాడు! నేను కేవలం సూత్రధారిని మాత్రమే! ప్రయోగిస్తున్నా ఓ అస్త్రం; నెరవేరగలదు నీ మనోభీష్టం! లే— లేచి నాతోరా!"అంటూ అతన్ని బజార్లోకి ఈడ్చుకుపోయాడు కన్నారావు! ఆ ఈడ్చుకుపోవడం ఈడ్చుకుపోవడం నేరుగా ఓ ఫోటో స్టూడియోలోకి ఈడ్చుకుపోయి— హన్నారావునో కుర్చీలో కూలేసి ఫోటో తీపించాడు!

"నా ఫోటో దేనికి?!"అడిగాడు హన్నారావు.

"నీ కోరిక నెరవేరేందుకు"అన్నాడే తప్ప— వివరాలు చెప్పలేదు కన్నారావు.

ఓ రెణ్ణెల్లు గడిచాక— ఓరోజు కన్నారావు పడుతూ లేస్తూ హన్నారావు రూముకి పరుగెత్తుకొచ్చి— మిత్రుణ్ణి గాఢాలింగనం చేసుకొని— "హన్నా! నా ప్రియమిత్రమా! నీ కోరిక నెరవేరింది! ఇదిగో ఈ వారం ఆంధ్రభూమిలో నీ పేరొక్కటే కాదు ఫోటోకూడా పడింది చూడు! చూసి మురిసి ముక్కలైపో"అంటూ ఆ వారం ఆంధ్రభూమిలోని ఓ పేజీని అతగాడి ముఖం మీద పెట్టాడు!

"నిజమా?!?" అంటూ మూర్ఛపోబోయిన హన్నారావు— ఎలాగోలా తమాయించుకుని ఆ పేజీలోకి దృష్టి సారించాడు!

అందులో... అంటే ఆ పేజీలో... "మా వూరి వింత" అనే శీర్షిక క్రింద ఓ మరుగుజ్జు ఫోటో ప్రక్కన ఇలా రాసివుంది—

"మా వూళ్ళో అవధాన్ల హన్నారావు అనే ఆరడుగుల ఆజాను బాహువు ఒకాయన వుండేవాడు! అతగాడికి వున్నట్టుండి "ఆంధ్రభూమి"లో తన పేరుని అచ్చులో చూసుకోవాలన్న గులానందం కలిగి— అందుకొరకు సకల ప్రయాత్నాలూ చేశాడు! ఎన్ని ప్రయత్నాలు చేసినా తన కోరిక నెరవెరడం లేదన్న దిగుల్తో నానాటికీ కృంగి— కృంగి కృంగి కృంగి ప్రస్తుతం మరుగుజ్జయిపోయాడు! ఈ ప్రక్కన వున్న ఫోటో అతనిదే!"

"బుర్ర గిర్రున తిరిగి పోయింది హన్నారావుకి.

**ఉలిక్కిపడి తనని తాను చూసుకున్నాడు!**

నిజమే! ఇన్నాళ్ళూ తాను గమనించుకోలేదు గాని— **నిజంగానే తాను మరుగుజ్జయి పోయాడు!**

గుండె పగిలినట్టయి, "కన్నా!" అంటూ బావురుమన్నాడు హన్నారావు. ✱